కె.నరసింహా చారి, 9866471343
రామాంజనేయ దస్తావేజు లేఖరి
రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు, దస్తావేజుల నకల్,మార్కెట్ వ్యాల్యు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.

T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
M: akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష డైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనగొండ సతీష్, సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్సరెడ్డి సెల్ : 9059188532

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 05 ఎడిటర్ :పెనుగొండ సతీష్ ఆదివారం 20 ఏప్రిల్ 2025 పేజీలు 4 వెల 5.00

## ఢిల్లీలో విషాదం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: దేశ రాజధాని ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో ఘోర విషాదం జరిగింది. ఆరు అంతస్థుల భవనం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. భవనం శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారు. శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకు వారిని రక్షించేందుకు ప్రయత్ని స్తున్నారు. అలాగే గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలిస్తున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

### సౌదీ అరేబియాలో

## మోదీ రెండ్రోజుల పర్యటన



న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సౌదీ అరేబియా పర్యటన ఖరారైంది. ఏప్రిల్ 22, 23 తేదీల్లో ఆయన సౌదీ ఆరేబియాలో అధికారిక పర్యటన జరుపనున్నారు. సౌదీ క్రౌన్ ప్రిన్స్, ప్రధాన మంత్రి మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటనకు వెళ్తున్నారు. సౌదీలో మోదీ పర్యటించనుండటం ఇది మూడోసారి. గతంలో 2016, 2019లో ఆదేశంలో పర్యటించారు. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ 2023 సెప్టెంబర్‌లో ఢిల్లీలో పర్యటించి జి-20 సదస్సు, ఇండియా-సౌదీ అరేబియా స్ట్రాటజిక్ పార్టన

2 లో

## పట్టాలు తప్పిన గూడ్సురైలు

తిరుపతి, ఏప్రిల్ 19 : తిరుపతి జిల్లాలోని బాలాయపల్లి మండలం జయంపు సమీపంలో శనివారం తెల్లవారుజామున గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గూడూరు వైపు వెళ్లే రైలుకు గేదెలు అడ్డురావడంతో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో కొన్ని గేదెలు మృతి చెందాయి. దీంతో గంటన్నరపాటు- గూడ్స్ రైలు అక్కడే నిలిచిపోయింది. రైల్వే సిబ్బంది సహాయక చర్యలు చేపట్టడంతో తిరిగి రైలు బయలుదేరింది.

### ఆఫ్ఘనిస్తాన్‌లో మరో

## భారీ భూకంపం

### - భారత్‌పైనా ఎఫెక్ట్



మయన్మార్, థాయ్‌లాండ్ భూకంపం ఏ స్థాయిలో నష్టాన్ని మిగిల్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ విషాద ఘటన మర్చిపోక ముందే ఆఫ్ఘనిస్తాన్‌లో మరోసారి భారీ భూకంపం సంభవించింది. శనివారం మధ్యాహ్నం 12:17 గంటల సమయంలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టరు స్కేలుపై 5.8గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ పేర్కొంది. భూ ప్రకంపనలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రాణాలు కాపాడుకునేందుకు అంతా పరుగులు తీశారు. అయితే ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.అఫ్ఘానిస్థాన్ - తజికిస్థాన్ సరిహద్దుల్లో 130 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ స్థాయిలో భూమి కంపించడం మూడు రోజుల్లో ఇది రెండోసారి అని తెలిసింది. సరిహద్దు ప్రాంతం కావడంతో ఈ భూకంపం ఎఫెక్ట్ పాకిస్తాన్‌పై కూడా పడింది. అలాగే ఇటు భారత్‌లోని జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో తేలికపాటి భూప్రకంపనలు సంభవించినట్లు తెలిసింది. ఉపరితలం నుంచి 130 కిలోమీటర్ల లోతులో టెక్టానిక్ ప్లేట్స్‌లల్లో పెను కదలికలు చోటు చేసుకోవడంతో ఇలా జరిగినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ అధికారులు పేర్కొన్నారు. రాజధాని కాబుల్‌కు ఈశాన్య దిశగా ఉన్న బదాక్షన్ ప్రావిన్స్ పరిధిలోని మాఘ్ నువుల్ ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించారు. కాగా, భూకంపానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



### అభివృద్ధిలో

## ప్రపంచంతో తెలంగాణ పోటీ

- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, ఏప్రిల్ 19 : అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

2 లో

## బిజెపితో లోపాయకారి ఒప్పందం

### కెటిఆర్‌పై మమేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

(ఆకాంక్ష న్యూస్)


హైదరాబాద్,ఏప్రిల్19 : కేసుల నుంచి తప్పించుకునేందుకే భాజపాతో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే బిజెపి, బిఆర్ఎస్ కార్యాచరణ

2 లో

### గుజరాత్‌లో

## బిజెపిని ఓడించి తీరుతాం

- కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం
- మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్



(ఆకాంక్ష న్యూస్)

అహ్మదాబాద్,ఏప్రిల్19 : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతిక్థసైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక

2 లో

## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

### - ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,ఏప్రిల్19 :తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.



# ఈ నెల 22వ తేదీన ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణలో విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ సిద్ధమైంది. ఈ నెల 22న నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు ఆఫీసులో 22వ తేదీన ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డ్ తెలిపింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది.

# ఆక్రమణకు గురికాకుండా స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చెయ్యాలి



ఖమ్మం జిల్లా (ఆకాంక్ష న్యూస్) :ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీకి చెందిన స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. ఈ స్మశాన వాటికకు 15 ఏళ్ల కిందట మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు సైతం నిర్మించడం జరిగిందన్నారు. అంతేకాకుండా సుమారు వంద సంవత్సరాలకు ముందుగా చేపట్టిన సమాధులే అందుకు ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. కావునా ఆక్రమణకు గురికాకుండా స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, శంకర్రావు, రామారావు, ఉపేందర్, మీన్నూ, శీను పాల్గొన్నారు

# కాలేజ్ భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



సూర్యాపేట (ఆకాంక్ష న్యూస్) : కాలేజ్ భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదం సంఘటన సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. చిలుకూరు మండలం గేట్ ఇంజినీరింగ్ కాలేజ్ లో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన కృష్ణవేణి అనే విద్యార్థిని బీటెక్ చదువుతోంది. శనివారం తెలవారుజామున కాలేజ్ భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే, సూసైడ్ చేసుకునే ముందు...హాస్టల్ గదిలో తల్లితో కృష్ణవేణి ఉన్నట్లు తెలుస్తోంది. కాలేజ్ యాజమాన్య వేధింపులే ఆత్మహత్యకు కారణమా? లేక కుటుంబ కలహాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందాం

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు



టోక్యో (ఆకాంక్ష న్యూస్) : జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించా ల్సిన ప్రగతి సాధించామనిఅన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ని పరిశీలించామని అన్న రేవంత్ మూసీ ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు.మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని సిఎం పేర్కొన్నారు. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి అని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. 'తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని అన్నారు. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసు' అని జపాన్‌లో స్థిరపడ్డ తెలుగువారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.


# స్మితా సభర్వాల్ & తెలంగాణ ప్రభుత్వం..

## - నేను రీ పోస్టు చేసినట్లే 2 వేల మంది చేశారు... వాళ్లందరిపైనా ఇలాంటి చర్యలే ఉంటాయా... ??



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఫేక్ ఫోటోను రీట్వీట్ చేసినందుకు ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సభర్వాల్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. తాజాగా ఈ నోటీసులపై ఆమె స్పందిస్తూ..పోలీసులకు తన స్టేట్ మెంట్ ఇచ్చినట్లు తెలిపారు. "పోలీసులకు పూర్తిగా సహకరించా. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చా. నేను రీ పోస్టు చేసినట్లే 2 వేల మంది చేశారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్యలే ఉంటాయా?. అలా చేయకపోతే కొంత మందినే టార్గెట్ చేసినట్టు అవుతుంది. అప్పుడు చట్టం ముందు అందరూ సమానులే అన్న సూత్రం రాజీపడినట్లు అవుతుంది" అని ఎక్స్ లో పోస్ట్ పెట్టారు.కాగా, ఇటీవల కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం.. అక్కడ ఉన్న చెట్లను జేసీబిలతో తొలిగించేందుకు ప్రయత్నించింది. దీంతో హెచ్ సియు విద్యార్థులు ఆందోళనకు దిగారు. చెట్లను తొలిగించడంతో అక్కడున్న జింకలు, నెమలిలు బయటకు వస్తున్నాయని.. మరికొన్ని చనిపోతున్నాయని వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారం జాతీయ స్థాయిలో హాట్ టాపిక్ గా మారింది. అయితే, అవి నిజమైనవి కావని.. కొందరు కావాలనే ఏఐతో ఫేక్ ఫోటోలు, వీడియోలు తయారు చేసి సోషల్ మీడియాలో పెడుతున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఇదిలా వుంటే తాము ఈవ్యవహారంలో తీర్పు ఇచ్చే వరకు కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వం చేపట్టిన అన్ని పనులు ఆపివేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే.

# బ్రిలియంట్ అంత బోగస్...



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : గోదావరిఖని మార్కండేయ కాలనీలోని బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత ప్రైవేట్ పాఠశాలలకు ఇటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని రామగుండం మండల విద్యాధికారి గద్దం చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు తమ పిల్లలను అనుమతి లేని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించవద్దని ఎవరైనా అడ్మిషన్ చేయడానికి ప్రోత్సహించిన ప్రచారం చేసిన వారిపై చర్యలు తప్పవని విద్యాధికారి హెచ్చరించారు.ఎటువంటి అనుమతులు లేకుండా పాఠశాలను కొనసాగించడంపై ఉన్నతాధికారులకు నివేదికను అందజేశామని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని ఆకాంక్షకు ఎంఈఓ చంద్రయ్య ఫోన్ లైన్ లో తెలియజేశారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే తమ పాఠశాలలో చదివే పిల్లలను మరో పాఠశాలలో చేర్పించారని త్వరలో వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.


# బిజెపితో లోపాయకారి ఒప్పందం

ఒకేలా ఉంటోందన్నారు. అక్రమాలపై చర్యలు తీసుకోకూడదనే ఉద్దేశంతోనే మోదీకి కేటీఆర్ దాసోహమయ్యారని ఆరోపించారు. భారాస బలహీనత వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, పదేళ్లపాటు మోదీ తీసుకున్న నిర్ణయాలన్నింటికీ ఆ పార్టీ మద్దతిచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారాస నాయకురాలు కవితను మద్యం స్కామ్ నుంచి కాపాడుకోవడానికి భాజపాకి ఊడిగం చేశారని దుయ్యబట్టారు. భాజపాకి కట్టు బానిసలా కేటీ-ఆర్ పని చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాని గెలిపించాలని ఆయన తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. ఇటవలి పరిణామాలు గమనిస్తే వారిమధ్య ఉన్న బంధం తెలుసుకోవచ్చన్నారు. ఇరు పార్టీలది ఒకటే ఎజెండా అని అన్నారు.



# వైన్ షాపుకు కన్నం వేసిన దొంగలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ఆకాంక్ష న్యూస్ ): మద్యం దుకాణానికి గుర్తు తెలియయని దొంగలు చొరబడి నగదు,మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...పల్లవి వైన్ షాపులో కిటికీ గ్లాసులు పగలగొట్టి, ఇనుప చువ్వలను తొలగించి దుండగులు మద్యం బాటిళ్లు, రూ.20 వేల నగదు అపహరించుకుపోయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో టేకులపల్లి సీఐ తాటిపాముల సురేశ్, ఎస్ఐ రాజేంద్ర వైన్‌షాపును పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.




# అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ

మొదటిపేజీ తరువాయి

టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

మొదటిపేజీ తరువాయి

పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణాత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్లు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

# సౌదీ అరేబియాలో మోదీ రెండ్రోజుల పర్యటన

రక్షిప్ కౌన్సిల్‌కు కో-చైర్మన్‌గా వ్యవహరించారని, ఆ సందర్భంలో మోదీని తమ దేశంలో పర్యటించాల్సిందిగా కోరారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్, సౌదీ మధ్య చిరకాల మైత్రీసంబంధాలు ఉన్నాయి. బలమైన చారిత్రక వాణిజ్య సంబంధాలు, లోతైన సామాజిక-సాంస్కృతిక సంబంధాలు కలిగి ఉన్నాయి. రాజకీయ, రక్షణ, భద్రత, పెట్టుబడులు, ఇంధనం, టెక్నాలజీ, ఆరోగ్యం, విద్య రంగాల్లోనూ బలమైన ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగిస్తున్నాయి. మోదీ పర్యటనతో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడనున్నాయని, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు పరస్పరం ప్రయోజనం చేకూరే పలు అంశాలపై ఉభయనేతలు చర్చిస్తారని ఎంఈఏ తెలిపింది.





# రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

## సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అక్కేపల్లి, మహబూబ్ పల్లి, నగరంపల్లి, పుట్టపాక, శ్రీరాంనగర్, లక్కేపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మైదుపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, గుమ్నూరు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, గాజులపల్లి కేంద్రాన్ని ఆర్టీఐ సభ్యులు మంథని సురేష్ లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనేక విదేశి పర్యటనలు చేస్తూ మన రాష్ట్రానికి అనేక కంపెనీలు, పెట్టుబడులు తీసుకువస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ కె దక్కుతుంన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు, ధాన్యం అమ్ముకోవడానికి వెళ్లే దూర భారాన్ని తగ్గించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలోనే మంత్రి శ్రీధర్ బాబు ఊరూర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు మాచిడి రాజుగౌడ్, ఆకుల రాజబాబు, లెక్కల కిషన్ రెడ్డి, దేవళ్ల విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నక్క నాగేంద్ర, నాయకులు మేదరబోయిన పర్వతాల్, బూడిద శంకర్, మంథని రాకేష్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, గద్దల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, రమేష్ బాబు, సాదుల శ్రీకాంత్, తొగరి ఓదెలు, వేల్పుల రాజు, దాది క్రాంతి, పెంటరి రాజు,నరిగె శ్రీను,చాట్లపల్లి సంతోష్, పోయిల గట్టయ్య, పెయ్యల సురేష్,శంకర్,శీలం ప్రభాకర్,సవాయి గట్టయ్య,హుస్సేన్ భీ, మాదాసి పద్మ. సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "ఛలో వరంగల్" పోస్టర్ ఆవిష్కరణ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు



రామగిరి (ఆకాంక్ష న్యూస్) : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీలో శనివారం బీఆర్ఎస్ చలో వరంగల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 27 వ తేదీన భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ లను అంటించారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ శాఖ అధ్యక్షులు బాద్రపు ప్రశాంత్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజా సంపత్,మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బొంగురాల రవి, కొవ్వూరి సురేష్, ఉడుత శంకర్ బి.ఆర్.ఎస్ ప్రధాన కార్యదర్శి సందవేన కుమార్, పబ్బ మొగిలి, ధర్మల సంజీవ్, యూ.మధుకర్, బెజ్జల రాజయ్య, సోమారపు కనకయ్య,ధర్మల సాయి చరణ్,జక్కుల మహేష్,మేకల రవి, ముక్కెర వినాయి,దాసరి మల్లి,తోగారు అనిల్, పోనగంటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు జూపల్లి, పొంగులేటి , ఎంపి మల్లు రవిలకు తృటిలో పెను ప్రమాదం



నాగర్‌కర్నూల్ (ఆకాంక్ష న్యూస్) : మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి మల్లు రవిలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రులు, ఎంపి భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు. ఆ సమయంలో వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతున్న సమయంలో హెలిప్యాడ్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ ల్యాండ్ కోసం ఇచ్చిన సిగ్నల్ బుల్లెట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి సానుకూల స్పందన

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



గోదావరిఖని, (ఆకాంక్ష న్యూస్) : ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ పట్టణంలోని 46వ డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీ లో పి.ఎల్లయ్య, లక్ష్మి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు ఆర్.అమృత, శారద, బి.గౌరవమణి, ఏ.స్వరూప కలిసి అమృత నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేశామని అన్నారు.సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ప్రజలకు ప్రతి నెలా నాణ్యమైన సన్నబియ్యం రేషన్ ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# అక్టోబర్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక

## - పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ ( ఆకాంక్ష న్యూస్) : అక్టోబర్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అలాగే, ఇకపై డిజిటల్ సభ్యత్వాలు తీసుకోవాలని నిర్ణయించామని మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు, వరంగల్ సభ తర్వాత కొత్తగా సభ్యత్వాలు తీసుకుంటామని చెప్పారు. శనివారం తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ నేతలతో కెటిఆర్ సమావేశమయ్యారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ బహిరంగ సభపై నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తలకు ట్రైనింగ్ ఇప్పిస్తామని.. కార్యకర్తలకు విషయాలపై అవగాహన ఉంటేనే మాట్లాడగలరన్నారని కెటిఆర్ అన్నారు.








# గాంధీ భవన్‌లో బీఆర్ఎస్ సభ లైవ్ చూస్తూ చక్కగా కాలక్షేపం చేసుకోండి

## - బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :గాంధీ భవన్‌లో బీఆర్ఎస్ సభ లైవ్ చూస్తూ చక్కగా కాలక్షేపం చేసుకోండి అంటూ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై సైటైర్లు విసిరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఈ నెల 27 వ తేదీన వరంగల్ లోని ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు సంబంధించి చెన్నూరు నియోజకవర్గంలో మున్సిపల్ అధికారులు వాల్ రైటింగ్స్‌ను చెరిపేయడంపై నిప్పులు చెరిగారు.అధికారుల అత్యుత్సాహంపై మండిపడ్డారు.ఏప్రిల్ 27న మొత్తం తెలంగాణ వరంగల్ లో ఉంటుందని ఆ రోజు మిగిలేది కేవలం రేవంత్ రెడ్డి ఆయన అసిస్టెంట్లు మాత్రమే అని గాంధీ భవన్‌లో మా సభ లైవ్ చూస్తూ చక్కగా కాలక్షేపం చేసుకోండి అని ఆర్ఎస్పీ కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# జేఈఈ మెయిన్ సెషన్-2 ఫలితాలు విడుదల

## -నలుగురు తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్




న్యూ డిల్లీ (ఆకాంక్ష న్యూస్) : జేఈఈ మెయిన్ సెషన్-2 ఫలితాలు విడుదలయ్యాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం రాత్రి ఫలితాలను ప్రకటించింది. శుక్రవారం మధ్యాహ్నం ఫైనల్ కీని విడుదల చేసిన అధికారులు.. ఆ తర్వాత విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోర్‌తో ఫలితాలను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ, బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 2, 3, 4, 7, 8 తేదీల్లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.ఇందులో 24 మంది విద్యార్థులు 100కి వంద పర్సంటైల్ సాధించారు. రాజస్థాన్‌కు చెందిన మహ్మద్ అనాస్ ఫస్ట్ ర్యాంకు, ఆయుష్ సింఘాల్ రెండో ర్యాంక్ సాధించారు. వంద పర్సంటైల్ సాధించిన వారిలో తెలంగాణకు చెందిన హర్ష ఏ గుప్తా, వంగల అజయ్‌రెడ్డి, బనిబ్రత మజీ, ఆంధ్రప్రదేశ్ నుంచి సాయిమనోజ్ఞ ఉన్నారు. హర్ష ఏ గుప్తా దేశవ్యాప్తంగా ఎనిమిదో ర్యాంక్‌ని సాధించగా.. అజయ్‌రెడ్డికి ఆలిండియా 16వ ర్యాంకుతో పాటు ఈడబ్ల్యూస్ కేటగిరిలో ఒకటో ర్యాంక్‌లో నిలిచాయి. సాయిమనోజ్ఞకు ఆలిండియా 22వ ర్యాంక్, బాలికల్లో రెండో ర్యాంక్ సాధించింది. బనిబత్ర మజీ ఆల్‌ఇండియా 24వ ర్యాంకు సాధించింది.

# ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తాం

## - బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. హైదరాబాద్‌లోని కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి, 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంఆణ ప్రజల ఇంటి పండుగ అని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సాధించిన విజయాలు అసమాన్యమైనవని, అనితర సాధ్యమైనవని కొనియాడారు. 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150కి 99 కార్పొరేట్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేశామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ లోపల గులాబీ జెండానే ఎగిరిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల ముందు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు, దొంగనాటకాలు పనిచేయవని అన్నారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచకం సృష్టించారని కేటీఆర్ అన్నారు. తన అన్న ఇంటిని కూల్చలేదు, ధనవంతుల ఇళ్లను ముట్టుకోలేదని తెలిపారు. గరీబోళ్ల ఇండ్లను కోర్టు సెలవులు చూసుకుని హైడ్రా ప్రతాపం చూపించిందని విమర్శించారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా హైడ్రా తన పనితీరు మార్చుకోలేదని అన్నారు. హైడ్రా దెబ్బ, రేవంత్ చేతగానితనానికి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పతనమైందని తెలిపారు. లక్ష మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల కడుపు కాంగ్రెస్ కొట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారని మండిపడ్డారు. మూసీతో మురిసే రైతులు ఎందరు? వచ్చే ఉద్యోగాలు ఎన్ని? అని అంటే రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలను కట్టి మూసీలోకి వ్యర్థాలు పోకుండా చేశామని గుర్తుచేశారు. మూసీ కోసం ఇండ్లను కోల్పోయినవారు బూతులు తిడితే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఈ సన్నాహక సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామిలను అమలు చేయాలి

## ఏప్రిల్ 21 సికింద్రబాద్ సీతాఫల్ మండి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారులు ప్లీనరి

హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21 సికింద్రబాద్ సీతాఫల్ మండి %+ఎవీజ% ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమకారులు ప్లీనరితెలంగాణ ఉద్యమకారులు ప్లీనరిని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డిలు టే తెలిపారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మిడియా సమావేశంలో వారు మాట్లాడుతూ  తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామిలను అమలు చేయాలని, (250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు) ఒక కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, తెలంగాణ సాంస్కృతిక విభాగంలో కళాకారులకి 1000 ఉద్యోగాలు కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాలలో 20 శాతం కేటాయించాలని, విద్యార్థి ఉద్యమకారులకి ఉద్యోగాలలో 5 శాతం కేటాయించాలని, మార్వాడీల ఆధిపత్యాన్ని తగ్గించాలని, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, తెలంగాణ సినిమా, విద్యా పాలసీలను ప్రకటించాలని, (సీమాంధ్ర ఆధిపత్యాన్ని తగ్గించడానికి) పై తెలిపిన అన్ని హామీలు జూన్ 2 తారీకు లోపు నెరవేర్చాలని  తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల



సురేందర్ రెడ్డి అధ్యక్షతన ఈ ప్రెస్ మీట్ ముఖ్య ఉద్దేశం....నేటి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీరస్వామి, గగన్ కుమార్, జ్యోతి రెడ్డి, జానకిరెడ్డి, మల్లూరు అనిల్, కొంతం యాదిరెడ్డి, ఇంద్ర కుమార్, జగన్ యాదవ్, పుట్నాల కృష్ణ, నరేంద్ర గౌడ్, రాంబాబు, ఆర్కే భూపాల్, కిరణ్ కుమార్, శ్యామల, శివ్ కుమార్ నేత, చంద్రశేఖర్, జగన్, మాణిక్యం, విజయ్ కుమార్, మహమ్మద్ గౌస్, మోహన్ చారి, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, సురేందర్, లక్ష్మణ్, సికిందర్, శ్రీనివాస్ మరియు శ్రీధర్ పాల్గొన్నారు.

# ఓ చిన్నారి కథ విని భావోద్వేగానికి లోనయిన మాజీ మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట (ఆకాంక్ష న్యూస్) : ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పట్నుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పట్నుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల యొక్క విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



# ఇంధనశక్తి, వాణిజ్య, రక్షణ రంగాల్లో సహకారం విస్తరణపై దృష్టి

## -సౌదీయువరాజుతో చర్చల అనంతరం పలు ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ (ఆకాంక్ష న్యూస్) : ఇంధన శక్తి, వాణిజ్యం, రక్షణ సహా పలు కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారం విస్తరణపై దృష్టితో ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే మంగళవారం (22) నుంచి రెండు రోజుల పాటు సౌదీ అరేబియాలో పర్యటించనున్నారు. ప్రధాని మోడీ, సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్‌తోచర్చల అనంతరం ఉభయ పక్షాలు పలు ఒప్పందాలపై సంతకాలు చేయనున్నాయి. రెండు దేశాల మధ్య ఇప్పటికే బలంగా ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం వృద్ధికి ఈ పర్యటన అవకాశం కల్పిస్తుందని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి మీడియాసమావేశంలో తెలియజేశారు. భారత సౌదీ అరేబియా ఇంధనశక్తి సహకారానికి వ్యూహాత్మక కోణంఇచ్చేందుకు కృషి జరుగుతుందని మిశ్రి చెప్పారు.

# బర్రెలను ఢీకొట్టి.. పట్టాలు తప్పిన గూడ్సు రైలు



తిరుపతి (ఆకాంక్ష న్యూస్) : తిరుపతి జిల్లాలోని బాలాయిపల్లి మండలం జయంపు సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. శనివారం తెల్లవారుజామున గూడూరు వైపు వెళ్తున్న గూడ్సు రైలుకు జయంపు సమీపంలో ట్రాక్‌పై బర్రెలు అడ్డంగా వచ్చాయి. దీంతో రైలు వాటిని ఢీకొట్టింది. అనంతరం పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో కొన్ని బర్రెలు మృతిచెందాయి. పట్టాలు తప్పడంతో గంటన్నరపాటు రైలు అక్కడే నిలిచిపోయింది. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడ్డారు. రైలు బోగీని మళ్లీ పట్టాలపైకి చేర్చడంతో తిరిగి బయలుదేరింది.

# స్నేహ మధురిమను పంచుదాం

## - ప్రముఖ సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు బడుగు శ్రీరాములు




చౌటుప్పల్ (ఆకాంక్ష న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రిన్సిపల్ కే. సరోజనమ్మ అధ్యక్షతన ఒత్తిడి, వైఫల్యాలను, జీవిత సవాళ్లను ఎదుర్కొనేల విద్యార్థినిలను సిద్ధపరచడం కొరకు" చెలిమి"కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు బడుగు శ్రీరాములు పాల్గొని ప్రసంగించారు. చెలిమి అంటే స్నేహమని, స్నేహమాధుర్యాన్ని తోటి విద్యార్థులకు పంచడం ద్వారా మానసిక ప్రశాంతతను కలిగించవచ్చునని అన్నారు. విద్యార్థినిలు అవరోధాలు కలిగినప్పుడు ధైర్యంతో ఎదుర్కోవాలని ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా జీవించాలని ప్రతిరోజును, ప్రతిక్షణంను గొప్పగా ఉపయోగపడే విధంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. మనసులో విరుద్ధ ఆలోచనలు చేరకుండా ప్రతినిత్యం యోగా చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ విశిష్ట అతిథిగా విచ్చేసిన పాలకుర్తి శివయ్య గౌడ్ స్వారక ఫౌండేషన్ చైర్మన్ పాలకొల్లు మురళి గౌడ్ మాట్లాడుతూ గురువుల ఎడల పూజ్య భావము, మరియు సమయపాలన క్రమశిక్షణను అలవర్చుకొని ఈ దశలోని ఒక లక్ష్యమును ఏర్పాటు చేసుకొని లక్ష సాధనకై కృషి చేయాలని అన్నారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రిన్సిపాల్ కే  సరోజనమ్మ మాట్లాడుతూ విద్యార్థులు నిరాశ నిస్పృహలకు గురికాకుండా వినయ విజ్ఞానాలను వినమ్రతను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు వారి స్పందనను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏం స్వాతి, బి స్వాతి, ఆర్ నాగలక్ష్మి ఉషారాణి పద్మజ మొదలగు టీచర్లు పాల్గొన్నారు

# ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

# తొలిసారి జైల్లో ఖైదీలకు సెక్స్ రూమ్స్



ఇటలీ (ఆకాంక్ష న్యూస్) : ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారి జైల్లో ఖైదీలకు 'ఏకాంత గదుల'ను అందుబాటులోకి తెచ్చింది. ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అతని పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది. వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను ఆదేశించింది. యూరోపియన్ దేశాల్లో చాలా వరకూ ఖైదీల కోసం ఏకాంత గదులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది. కోర్టు తీర్పుతో ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖ గత వారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఖైదీలను తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు అనుమతించాలని పేర్కొంది. అంతేకాదు, సదరు గదిలో మంచం, టాయిలెట్ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఖైదీలు తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలని పేర్కొంది. ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేల కంటే ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే పెరిగిపోయాయి. అందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైదీల మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో శుక్రవారం నుంచి ఖైదీల కోసం మొట్టమొదటి 'సెక్స్ రూమ్' ప్రారంభమైంది. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఓ ఖైదీని అధికారులుఏ 'సెక్స్ రూమ్'కు అనుమతించారు. కాగా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ లాంటి యూరప్ దేశాల్లో ఖైదీల కోసం జైళ్లలో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.



# దేశ రాజధాని ఢిల్లీలో ఘోర ప్రమాదం

## – భవనం కుప్పకూలి నలుగురు మృతి

న్యూఢిల్లీ (ఆకాంక్ష న్యూస్) : దేశ రాజధాని ఢిల్లీలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ భవనం కుప్పకూలి నలుగురు మృతి చెందిన విషాద సంఘటన ఢిల్లీ నగరంలోని ముస్తఫాబాద్ ప్రాంతంలో చోటుచేసుకుంది. శనివారం తెల్లవారుజామున ముస్తఫాబాద్ ప్రాంతంలో ఒక భవనం కూలిపోయిందని.. శిథిలాల కింద చాలా మంది చిక్కుకున్నారని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల క్రింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో వాతావరణంలో అకస్మాత్తుగా వాతావరం చల్లబడి.. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో భవనం కుప్పకూలిందని స్థానికులు తెలిపారు.

# సింగరేణి గార్డెన్లలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలి



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :సింగరేణిలో గార్డెన్ తోటమాలి కార్మికుల కు ఎండల తీవ్రత వల్ల ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంలో పని వేళలు మార్చాలని కోరుతూ ఆర్జీ 1 జీయం లలిత్ కుమార్ కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జీయం వెంటనే స్పందించి అక్కడే ఉన్న ఫారెస్ట్ డీ జీ ఎం కర్ణ కి సోమవారం నుండి పని వేళలు మార్చాలని ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకులు ఏ వెంకన్న, ఈ నరేష్, బి అశోక్, ఈదునూరి రామకృష్ణ ఉన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికై వినతి పత్రాల అందజేత



మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవేందర్ ఆధ్వర్యంలో మంథని ఫీల్డ్ అసిస్టెంట్లు తన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దార్, ఎంపీడీవోలకు శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వేల్పుల దేవేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గత 20 సంవత్సరాలుగా ఉపాది హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు చాలీచాలని వేతనాలతో జీవితాలను గడుపుతున్నామన్నారు. తమ సేవలను గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ వర్తింపజేస్తూ వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని పొందపర్చారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మండల ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెట్టి అర్జున్, తూండ్ల రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రమేష్,మొగిలి, ప్రవీణ్ దేవేందర్ రెడ్డి, రమాదేవి పోచయ్య, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా వార్తలు రాయాలి

## – మంథని డివిజన్ మీడియా అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్



మంథని (ఆకాంక్ష న్యూస్) : పాత్రికేయులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కథనాలపై దృష్టి కేంద్రీకరించాలని మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పాత్రికేయుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సమాజంలో మన డివిజన్ ప్రెస్ క్లబ్ తటస్థంగా వ్యవహరిస్తూ అందరి మెప్పు పొందడం సంతోషించదగ్గ విషయం అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ సలహాదారునిగా నాగేల్లి రాజబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తాటి వాసు గౌడ్, ఆధ్యాత్మిక సాంస్కృతిక సేవా కమిటీ డివిజన్ అధ్యక్షులుగా మహావాది సతీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా రామడుగు సాయి శ్రీనివాస్, మంథని మండల కన్వీనర్ గా సిలివేరు మహేందర్, రామగిరి మండల కన్వీనర్ గా పొన్నం శ్రీనివాస్ గౌడ్, ముత్తారం మండల కన్వీనర్ గా అక్కల నారాయణ, కమాన్పూర్ మండల కన్వీనర్ గా గాదె బాలయ్య, ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా చీరాల రవీందర్, సభ్యులుగా మంథని లక్ష్మణ్, నాంపల్లి శ్రీనివాస్, మాదేశి శ్రావణ్ కుమార్, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులుగా పి ఎస్ అశోకన్, దాగమ సదువలి, అరిగెల నారాయణ, కాశిపేట శ్రీకాంత్, ప్రచార కమిటీ కార్యదర్శిగా తూర్పాటి రాము, దాడుల వ్యతిరేక కమిటీ అధ్యక్షులుగా కాచెర్ల శంకర్, సభ్యులుగా ఏగోలపు సంతోష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, కోశాధికారి గడి పెల్లి అజయ్ కుమార్, సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మె




రామగిరి (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రాష్ట్రం లోని 12 విశ్వ విద్యాలయాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మంథని యంత్ర కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కో ఆర్డినేటర్స్ పిలుపు మేరకు ఈరోజు అనగా 19.4.2025 నుండి నిరవధిక సమ్మెను చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ గత %దీ=వా% ప్రభుత్వ పాలనలో అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్లో ఉన్న మంత్రులైనటువంటి శ్రీధర్ బాబు గారు, భట్టి విక్రమార్క అలాగే సీతక్క మా డిమాండు న్యాయబద్ధమైనదని చెప్పడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా న్యాయబద్ధమైన డీమాండ్ ను విస్మరించడం జరిగింది. గత 18 నెలలుగా మేము అందరి మంత్రులకు మరియు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు రిప్రెసెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. కాని మాకు యేలాంటి స్పందన రానందున గత వారం రోజులుగా వివిధ నిరసనలని తెలపుతూ ఈరోజు ఎప్రిల్ 19 నుండి నిరవధిక సమ్మెను చేపట్టడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్రంలో వక్ఫ్ అమెండ్ అమలు చేయాలి

## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ డిమాండ్

## - రామంతాపూర్ శివాజీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ఇటీవల లోక్ సభ,రాజ్యసభలో ఆమోదింప జేసిన %బౌాుఖీ% అమెండ్ మెంట్ చట్టంను వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతూ రామంతాపూర్ శివాజీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,బిజెపి సీనియర్ నాయకులు, మోర్చాల రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ,తదితర కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు











# దంచికొడుతున్న ఎండలకు విలవిల్లాడుతున్న కాంట్రాక్టు కార్మికులు

- అధికారులు పని వేళలు మార్చడంలో ప్రాంతాల వారీగా కార్మికులను వేరు చేయడం దుర్మార్గం
- సింగరేణి యాజమాన్యం ఇచ్చిన నినాదం అందరికి సమానం కాదా...?
- డివిజన్లో కాంట్రాక్ట్ కార్మికులకురెండు నెలలకు పైగా వేతనాలు ఇవ్వకుండా అధికారులు స్పందించడం లేదు

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : రోజురోజుకు పెరుగుతున్న వేసవి ఎండల తీవ్రతకు కాంట్రాక్టు కార్మికులు అల్లాడిపోతున్న అధికారులు మాత్రం ప్రాంతాలవారీగా కార్మికులను విభజిస్తూ, కార్మికుల పట్ల వివక్షను చూపించడం దుర్మార్గం అని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సింగరేణిలో ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే నినాదాన్ని అధికారులే పాటించక పోగా, ప్రాంతాల వారీగా కార్మికులను విడగొడుతూ వివక్షను పాటించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.సింగరేణి హెడ్ ఆఫీస్ కొత్తగూడెంలో, ఇతర ప్రాంతాలలో గతపది రోజుల నుండి పని వేళలు మార్చినప్పటికీ రామగుండం ఏరియాలో మాత్రం అందుకు విరుద్ధంగా, పని వేళలు మార్చకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ గా ప్రశ్నిస్తున్నామన్నారు. ఒకవైపు ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తు, తగు జాగ్రత్తలు తీసుకోవాలని మొత్తుకుంటున్న అధికారులుమాత్రంఅవేవీ పట్టించు కోవడం లేదన్నారు.కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలు అంటే అధికారులకు ఇంత చులకన ఎందుకు అని ప్రశ్నించారు. పని వేళలు మార్చినంత మాత్రాన చేసే పని ఏమైనా తగ్గుతుందా ? అయినా ఎందుకు ఈ కార్మికుల పైన అధికారులు చిన్న చూపు. ప్రతి పనిలో కాంట్రాక్టు కార్మికుని ప్రాధాన్యత ఉన్న, వారి ఆరోగ్యాలను కాపాడటంలో మాత్రం అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ ఎండల తీవ్రత వల్ల కార్మికులకు ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఏరియా జిఎం స్పందించి కార్మికుల ఆరోగ్య దృశ్య పెరుగుతున్నఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పని వేళలు మార్చాలని కోరారు. రామగుండం 1 డివిజన్లో కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలకు పైగా వేతనాలు చెల్లించకున్న అధికారులు కనీసం స్పందించడం లేదన్నారు. ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇవ్వాలని గౌరవ డైరెక్టర్ పా ఇచ్చిన ఆదేశాల సైతం ఆర్జీ-1 డివిజన్ అధికారులు తుంగలో తొక్కుతున్నారని పేర్కొన్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న కాంట్రాక్టర్లు అధికారులు పెడచెవర పెడుతున్నారని వెంటనే ప్రతినెల7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల కాంట్రాక్టుకార్మికులందరిని ఐక్యం చేసి జిఎం ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలకు కూడా పిలుపునిస్తామని హెచ్చరించారు.

# బాలుడికి కరెంట్ షాక్.. ప్రాణాలకు తెగించి రక్షించాడు

చెన్నై (ఆకాంక్ష న్యూస్) : చెన్నైలో విద్యుత్ షాక్‌కు గురైన బాలుడిని ఓ యువకుడు తన ప్రాణాలను పణంగా పెట్టి రక్షించిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రోడ్డుపై నిలిచిన వరద నీటిలో 3వ తరగతి విద్యార్థి నడుస్తుండగా, సమీపంలోని జంక్షన్ బాక్స్ నుంచి విద్యుత్ ప్రవహించడంతో ఆ బాలుడు షాక్‌కు గురయ్యాడు. అది గమనించిన యువకుడు కన్నన్, ధైర్యంగా ముందుకు వెళ్లి బాలుడిని కాపాడాడు. నెటిజన్లు కన్నన్‌ను "రియల్ హీరో"గా ప్రశంసిస్తున్నారు.

# డివిజన్ ప్రెస్ క్లబ్ మంథని కన్వీనర్ గా మహేందర్



ఆకాంక్ష న్యూస్ - పెద్దపెల్లి జిల్లా / మంథని : మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ మండల కన్వీనర్ గా సిలివేరి మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ప్రెస్ క్లబ్లో జరిగిన సర్వసభ్య సమావేశంలో మహేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు క్లబ్ అధ్యక్షులు వెూతుకూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్

**- ప్రత్యేక పూజలు చేసిన పార్టీ శ్రేణులు...**



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : రామగుండం బి- పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించారు.సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటం గా మారుతుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



# శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

మంథని (ఆకాంక్ష న్యూస్) : శ్రీ పాద ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారం తో శనివారం పుట్టపాక గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం కంటి కి టార్చ్ లైట్ ఎగ్జామినేషన్, అధునాథ ఆటో రిఫ్రాక్టమీటర్ తో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి లో సమస్యలు పటేల్ ఐ కేర్ మంథని వ్యవస్థాపకులు బుధ్ధార్థి సతీష్ కుమార్ సౌజన్యంతో, కేటరాక్ట్, తెరిజియం రెటీనా, కార్నియా, స్వింట్, గ్లకోమా, అబ్లియోపియా, మయోపియా, హైపర్ మెట్రోపియా ప్రెస్ బయోపి కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగిందన్నారు. సన్ రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత గుండె సంబంధింత, ఇ సి జి, బీపీ. బ్లడ్ ప్రెస్సర్, మధుమేహ, రక్త పరీక్షలు నిర్వహించి వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు బిసి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. పటేల్ ఐ కేర్, సన్ రైస్ ఆస్పత్రి యాజమాన్యానికి గ్రామ కాంగ్రెస్ శాఖ, ఐలి శ్రీనివాసులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపారు.ఈ కార్యక్రమంలో పటేల్ ఐకేర్ మంథని వ్యవస్థాపకులు బుధ్ధార్థి సతీష్ కుమార్, కుదుదుల రంజిత్ పటేల్, సన్ రైజ్ హాస్పిటల్ వైద్యులు సాయి కిరణ్, సురేష్, కిరణ్, క్యాంప్ మేనేజర్ కొత్తూరు రాజేందర్, కో ఆర్డినేటర్ సతీష్, మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ బాలు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భువనగిరి మదర్ డైరీలో అక్రమాలు

- రైతుల నుంచి సేకరించిన పాలను తీసి
- నీళ్లు కలిపి హయత్‌నగర్ కు తరలింపు
- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని
- హయత్ నగర్ మదర్ డైరీ చైర్మన్‌కు వినతిపత్రం

(ఆకాంక్ష న్యూస్)

యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 19 : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కల్తీ పాల అక్రమానికి పాలుపడుతున్న భువనగిరి మదర్ డైరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్ ఆటో డ్రైవర్ రమేష్ లపై తగు చర్యలు తీసుకోవాలని వారి స్థానంలో వేరే వారిని నియమించాలని హయత్‌నగర్ మదర్ డైరీ చైర్మన్‌కు భువనగిరి మండలం, ముత్తిరెడ్డిగూడెం గంగసానిపల్లి గ్రామాల పాల రైతులు కలిసి వినతి పత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కేంద్రములోని మధర్ డైయిరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్ మరియు ఆటో డ్రైవర్ రమేష్ లు ముగ్గురు కుమ్మకై గ్రామాల నుండి వచ్చే పాలను సేకరించి అట్టి దానిలో ఉదయము, సాయంత్రం రెండు పూటల సేకరించిన పాలలో సుమారు 50 లీటర్ల నుండి 100 లీటర్ల వరకు పాలు తీసుకొని, తీసుకున్న పాలకు బదులు నీళ్ళు కలిపి హయత్‌నగర్ మధర్ డైయిరీకి తరలి స్తున్నారని ఇందుకు సాక్షిగా వీడియోలు, పోటోలు ఉన్నాయని తెలిపారు. ఈ అక్రమానికి పాల్పడుతున్న మధర్ డైయిరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్ మరియు ఆటో డ్రైవర్ రమేష్ లపై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో కలిసి కాంగ్రెస్ యాదాద్రి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుట్ట శివకుమార్ యాదవ్ రైతులు పాల్గొన్నారు

# ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాటి వాసు గౌడ్



ఆకాంక్ష న్యూస్ - పెద్దపెల్లి జిల్లా / మంథని : మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాటి వాసు గౌడ్ నియామకమయ్యారు. వాసు గౌడ్ నియామకమైనట్లు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు శనివారం ప్రకటన విడుదల చేశారు. తన నియామకానికి సహకరించిన కార్యవర్గ సభ్యులు, క్లబ్ సభ్యులకు ఈ సందర్భంగా వాసు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# అమాయక యువతులతో వ్యభిచారం

## గుట్టురట్టు చేసిన పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 19 : సికింద్రాబాద్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు అయ్యింది. రాంగోపాల్‌పేటలోని బాపుబాగ్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వచ్చిన అమాయక యువతులకు మాయ మాటలు చెప్పి వ్యభిచారంలోకి దింపుతున్నారు. ఈక్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు.. స్వప్న అనే మహిళ యువతులను వ్యభిచారంలోకి లాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ముఠా నుంచి ఇద్దరు యువతులను రక్షించారు.

# ఆరోగ్యం



## మందు కొట్టకున్నా మీ లివర్ కు ముప్పే..

ప్రతిఏటా ఏప్రిల్ 19న వరల్డ్ లివర్ డేని జరుపుకుంటారు. కాలేయ సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడం, కాలేయ ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేయడం దీని ఉద్దేశ్యం. మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన, అతిపెద్ద అంతర్గత అవయవం. అనేక కీలక విధులను నిర్వహిస్తూ మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. మనం తినే ఆహారం, పీల్చే గాలి, శరీరం ఉత్పత్తి చేసే వ్యర్థ పదార్థాలు, విషపూరితాలను కాలేయం ఫిల్టర్ చేసి శుద్ధి చేస్తుంది. రాత్రింబగళ్లు కష్టపడుతూ ఉండే కాలేయం ఒక్కసారి పనిచేయడం కొంచెం తగ్గిందంటే..మన మొత్తం ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది.అయితే చాలామంది తరచుగా ఎక్కువగా మద్యం తాగడం వల్లనే లివర్ డ్యామేజ్ అవుతుందని..నేను మందు తాగను కదా నాకేం ప్రాబ్లం ఉండదు అని అనుకుంటుంటారు. అయితే అలా మీరు కూడా అనుకుంటే పొరబడినట్లు. వాస్తవానికి ఆల్కహాల్ ఒక్కటే కాదు..మనం చేసే కొన్ని చిన్న చిన్న తప్పులు కూడా మన లివర్ ని నెమ్మదిగా నాశనం చేస్తాయి. మందు తాగని వాళ్లలో కూడా కాలేయం దెబ్బతినడానికి గల 5 ముఖ్య కారణాలను ఇప్పుడు చూద్దాం.

ఈ 5 కాలేయాన్ని దెబ్బతీస్తాయి డాక్టర్ల అభిప్రాయం ప్రకారం మందు తాగితేనే కాలేయ సంబంధిత వ్యాధులు రావు..మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు మన కాలేయ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయి. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్(%పేూఖీణ%)అనేది ఇటీవల కాలంలో పెద్ద ఆరోగ్య సమస్యగా మారిపోయిందని డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఊబకాయంతో బాధపడేవాళ్లు, అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నోళ్లు ..డయాబెటిస్ ఉన్నోళ్లకు, సరైన ఆహారం తీసుకోని వారిలో కూడా ఇది వస్తుందట. ఫాస్ట్ ఫుడ్, ఆయిల్ లో వేయించిన ఆహార పదార్థాలు, చక్కెర ఎక్కువగా ఉండే డ్రింక్స్, శరీరానికి తగినంత శ్రమ లేకపోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుందని..ఇది నెమ్మదిగా కాలేయాన్ని దెబ్బతీస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఈ లక్షణాలు కనబడితే డేంజరే తరుచుగా బరువు పెరుగుతుండటం, విపరీతమైన అలసట, కడుపులో బరువుగా అనిపించడం లేదా నొప్పిగా ఉండటం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు మీ లివర్ లో ఏదో సమస్య ఉందని సూచిస్తాయి. కరెక్ట్ టైంలో గుర్తించి జాగ్రత్తలు తీసుకోకుంటే ఈ చిన్న సమస్యలు తర్వాత కాలేయ సిర్రోసిస్ లేదా ప్రాణాంతకమైన కాలేయ క్యాన్సర్ కు దారితీయవచ్చు అని డాక్టర్లు తెలిపారు. ఇలా చేయడం మంచిది ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ముఖ్యం.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మద్యపానానికి దూరంగా ఉండటం లేదా తగ్గించడం చేయాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని డాక్టర్లు సూచిస్తున్నారు. బరువును అదుపులో ఉంచుకోవాలని..క్రమం తప్పకుండా కాలేయ పనితీరు టెస్టులు చేయించుకోవడం ద్వారా కాలేయ సంబంధిత వ్యాధులను అరికట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..డాక్టర్ల సలహా లేదా సూచనలు లేకుండా ఎలాంటి మెడిసిన్స్ వాడకూడదు. ఇలా చేయడం వల్ల కాలేయం చాలా పెద్ద డేంజర్ లో పడే అవకాశముంటదట.

## ఆహా ఏమి రుచి..బెస్ట్ చికెన్ స్టార్టర్..

తెలుగు వంటలు



చికెన్ తో అనేక రకాల వెరైటీలు తయరుచేసుకోవచ్చు. అలాంటి వాటిల్లో డ్రాగన్ చికెన్ ఒకటి. డ్రాగన్ చికెన్ ఒక ప్రసిద్ధ ఇండో చైనీస్ వంటకం. ఇది రుచికరమైనది మాత్రమే కాదు కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. ఈవెనింగ్ టైంలో స్నాక్ గా తినడానికి పర్ఫెక్ట్ గా ఉంటుంది. చాలా రెస్టారెంట్లలో డ్రాగన్ చికెన్ తినాలంటే కొద్దిగా ఎక్కువగానే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే దీనిని ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోవచ్చు. డ్రాగన్ చికెన్ ను తయారు చేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

డ్రాగన్ చికెన్ తయారీకి కావలసిన పదార్థాలు బోన్‌లెస్ చికెన్ - 500 గ్రాములు నూనె - సరిపడా గుడ్డు - 1 పచ్చిమిర్చి - 2 ఉల్లిపాయ - 1 క్యాప్సికమ్- 1 మొక్క జొన్న పిండి - 3 టేబుల్ స్పూన్లు వెల్లుల్లి తరుగు - 1 టేబుల్ స్పూన్ సోయా సాస్ - 2 టేబుల్ స్పూన్లు.

టొమాటో కెచప్ - 3 టేబుల్ స్పూన్లు రెడ్ చిల్లీ సాస్ - 1 టేబుల్ స్పూన్ అల్లం తరుగు - 1 టీస్పూన్ మిరియాల పొడి - 1/2 టీస్పూన్ మైదా - 2 టేబుల్ స్పూన్లు ఉప్పు - రుచికి సరిపడా వెనిగర్ - 1 టీస్పూన్ చక్కెర - 1/2 టీస్పూన్ నీరు లేదా చికెన్ స్టాక్ - 2 టేబుల్ స్పూన్లు వేయించిన జీడిపప్పు - 2 టేబుల్ స్పూన్లు కొత్తిమీర తరుగు - కొద్దిగా .

-సాస్ కోసం..పాన్‌లో నూనె వేడి చేసి వెల్లుల్లి, అల్లం,పచ్చిమిర్చి వేసి ఒక నిమిషం వేయించండి. తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసి అవి కొద్దిగా మెత్తబడే వరకు వేయించాక క్యాప్సికమ్ ముక్కలు వేసి ఒక నిమిషం పాటు వేయించండి. అవి మరీ మెత్తగా కాకుండా కొద్దిగా క్రంచీగా ఉండాలి. సోయా సాస్, టొమాటో కెచప్, రెడ్ చిల్లీ సాస్, వెనిగర్,చక్కెర వేసి బాగా కలపండి. -నీరు లేదా చికెన్ స్టాక్ వేసి సాస్ ని కొద్దిగా చిక్కబడనివ్వండి. -వేయించిన చికెన్ ముక్కలు వేసి సాస్ తో బాగా కలపండి. దీంతో సాస్ చికెన్ కు బాగా పడుతుంది. -చివరగా వేయించిన జీడిపప్పు వేసి కలపండి. -కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేసుకోండి. అంతే డ్రాగన్ చికెన్ రెడీ. దీనిని వేడి వేడిగా తింటే లేదా ఈవెనింగ్ టైం స్నాక్ గా సూపర్ ఉంటుంది.

## కొర్రమీను చేపల పచ్చడి..



చేపలు అంటే చాలా మందికి ప్రాణం. చేపలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలగడంతో పాటు.. ఆ చేపల కూర చాలా రుచికరంగా ఉంటుంది. చేపలతో ఎన్నో రకాల వంటకాలు చేసుకోవచ్చు. అవన్నీ చాలా రుచికరంగా ఉన్నాయి. వాటిలో కొర్రమీను చేపల కూరలు చాలా రుచికరంగా ఉంటాయి. ఈ కొర్రమీను చేపలతో పచ్చడి పెట్టుకుంటే అవి చాలా రోజులు రావడంతో పాటు.. చాలా రుచికరంగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. కానీ దానిని ఎలా చేసుకోవాలో ఎవరికీ తెలియదు. అందుకే ఈ స్టోరీలో కొర్రమీను చేపల పచ్చడి ఎలా పెట్టుకోవాలో వివరించాము. చదివి మీరు కూడా ట్రై చేసి చూడండి.

కొర్రమీను చేపల పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు కొర్రమీను చేప ముక్కలు - 1 కేజీ పల్లీ నూనె - సుమార్వు లీటర్ పసుపు -ు టీస్పూన్ ఉప్పు - రుచికి సరిపడా కారం పొడి - 1 కప్పు (తక్కువ మసాలా ఇష్టమైతే తగ్గించవచ్చు) తాజా అల్లం-వెల్లుల్లి పేస్ట్ - 5 టేబుల్ స్పూన్లు నిమ్మరసం -ు కప్పు కరివేపాకు - కొన్ని రెమ్మలు.

మసాలా పొడి తయారీకి: ధనియాలు - 2 టేబుల్ స్పూన్లు మెంతులు -ు టీస్పూన్ ఆవాలు -ు టీస్పూన్ జీలకర్ర -ు టీస్పూన్ లవంగాలు, యాలకులు - తలాపాగలన్ని (దాదాపు 6-8) దాల్చిన చెక్క - చిన్న ముక్క

కొర్రమీను చేపల పచ్చడి తయారీ విధానం: 1. చేప ముక్కల ప్రిపరేషన్.

ముందుగా కొర్రమీను చేప ముక్కలను శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా కడుక్కునేటప్పుడు ముక్కలపై కాస్త నిమ్మరసం, ఉప్పు వేసి నీటిలో వేసి కడగాలి. ఇలా చేయడం వల్ల ముక్కలు బాగా నీటిగా క్లీన్ అవుతాయి. కడిగిన తరువాత అందులోని నీరు పూర్తిగా కారిన తర్వాత వాటిని శుభ్రమైన బట్టపై పరచి, పైన ఫ్యాన్ వేసి తడిగా ఉండకుండా ఎండబెట్టాలి.

2. మసాలా పొడి తయారీ ఇప్పుడు ఒక కడాయి తీసుకొని అందులో ధనియాలు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వేసి కొద్దిగా వేయించాలి. తర్వాత మెంతులు, ఆవాలు, జీలకర్ర వేసి అన్ని మసాలాలు తళతళలాడేవరకు వేయించి, చల్లారిన తర్వాత మిక్సీలో పొడి చేసుకోవాలి. దీంతో పచ్చడిలో వేసుకునే మన మసాలా రెడీ అయిపోయినట్లే. 3. చేప ముక్కలు ఫ్రై చేయడం ఇప్పుడు ఒక కడాయిలో నూనె వేడి చేసి, పసుపు %ు% ఉప్పు కలిపిన చేప ముక్కలను వేసి మీడియం ఫ్లేమ్‌లో డీప్ ఫ్రై చేయాలి. ముక్కలు గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేవరకు వేయించి పక్కన పెట్టాలి. 4. పచ్చడి పేస్ తయారీ ఇప్పుడు అదే నూనెలో అల్లం-వెల్లుల్లి పేస్ట్ వేసి, పచ్చి వాసన పోయేవరకు వాటిని బాగా వేయించాలి. ఆ తర్వాత కరివేపాకు వేసి కొంచెం సేపు మగ్గనివ్వాలి. అనంతరం అందులో ఫ్రై చేసిన చేప ముక్కలు, కారం పొడి, ఉప్పు, మరియు తయారైన మసాలా పొడి వేసి బాగా కలపాలి. 5. ఫైనల్ టచ్ చివరగా స్టవ్ ఆఫ్ చేసి పచ్చడి చల్లారిన తర్వాత నిమ్మరసం కలిపి, మళ్ళీ మెత్తగా కలిపితే... పచ్చడి రెడీ! ఈ చేపల పచ్చడిని గాజు జార్‌లో లేదా ఎయిర్‌టైట్ కంటైనర్‌లో నిల్వ ఉంచితే 2 నెలల వరకూ తాజాగా ఉంటుంది.



## మీ ఆకలిని తీర్చే, రుచిని పెంచే దబ్బకాయ పులిహోర..ఎలా చేసుకోవాలంటే

నిమ్మపండుతో చేసే పులిహోర, చింతపండుతో చేసిన పులిహోర తిని తిని బోర్ కొట్టేసిందా? కొత్త రకంగా పులిహోరను చేసి తినాలనుందా? అయితే వెంటనే దబ్బకాయ పులిహోర ట్రై చేయండి. ఇది మీ నోటికి కొత్త రుచిని అందిస్తుంది. పిల్లలు కూడా దీనిని చాలా ఇష్టంగా తింటారు. లంచ్ బాక్సులలో పెట్టుకోడానికి కూడా పర్ఫెక్ట్ గా ఉంటుంది. ఆరోగ్యం,రుచి కలగలిసిన నోరూరించే దబ్బకాయ పులిహోరను ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి. దబ్బకాయ పులిహోర తయారీకి కావలసిన పదార్థాలు -వేడి అన్నం -కరివేపాకు -ఆయిల్ -దబ్బకాయ -అల్లం -జీడిపప్పు - పచ్చిమిర్చి -ఎండుమిర్చి -ఆవాలు -మినపప్పు - పల్లీలు -పసుపు -శెనగపప్పు -పసుపు -క్యారెట్ తరుము -కొత్తిమీర దబ్బకాయ పులిహోర తయారీ విధానం -ముందుగా వేడి అన్నంని ఓ డీసులో వేసి అందులో కొద్దిగా కరివేపాకు వేసి కలిపి అన్నాన్ని చల్లారనివ్వాలి. -తర్వాత ఒక దబ్బకాయ తీసుకొని దానిని రెండు ముక్కలుగా కట్ చేసి వాటి రసాన్ని ఓ గిన్నెలో పిండుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 5 టీస్పూన్ల ఆయిల్ వేడి చేసి వేడి చెయ్యాలి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో 3 టీస్పూన్ల పల్లీలు వేసి వేపుకోవాలి. పల్లీలు లైట్ గా కలర్ మారిన తర్వాత అందులో అర టీస్పూన్ ఆవాలు, అరటీస్పూన్ మినపప్పు, అరటీస్పూన్ శెనగపప్పు వేసి కలుపుకోవాలి. -తర్వాత అందులో చిన్నగా కట్ చేసిన అల్లం ముక్కలు కొద్దిగా, 10 జీడిపప్పు పలుకులని, 7 ఎండుమిరపకాయలు, 4 చీల్చిన పచ్చిమిర్చి వేసి అన్నింటిని వేయించుకోవాలి. చివరలో రెండు రెమ్మల కరివేపాకు, పావు టీస్పూన్ పసుపు వేసి అన్నింటిని బాగా వేయించుకోవాలి. -అన్నీ బాగా వేగిన తర్వాత ఈ తాలింపుని చల్లారిన అన్నంలో వేసుకోవాలి. అన్నంలోనే రుచికి తగినంత ఉప్పు, కొద్దిగా క్యారెట్ తురుము, కొద్దిగా కొత్తిమీర వేసి అన్నీ కలిసేటట్లు అన్నాన్ని బాగా కలుపుకోవాలి. -ఇప్పుడు పక్కన పెట్టుకున్న దబ్బకాయ రసాన్ని సరిపోయినంత అన్నంలో వేసి బాగా కలుపుకోవాలి. అంతే దబ్బకాయ పులిహోర రెడీ. -దబ్బకాయ రసం మిగిలిపోయి ఉంటే దానిని ఫ్రిడ్జ్ లో పెట్టుకోండి. ఎప్పుడు కావాలంటే అప్పుడు మళ్లీ దబ్బకాయ పులిహోర చేసుకోవచ్చు.

# సినిమా న్యూస్

# ఎర్ర చీర కట్టులో సంయుక్త



మలయాళ సినిమా పాప్‌కార్న్‌తో దాదాపు దశాబ్ద కాలం క్రితం సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సంయుక్త మీనన్. వరుసగా మలయాళ సినిమాలు చేస్తూ వచ్చిన ఈమెకు 2018లో కలరి అనే తమిళ సినిమాలో నటించే అవకాశం దక్కింది. అత్యధిక మలయాళ సినిమాల్లో నటించిన సంయుక్త మీనన్ ఆ తర్వాత తమిళ్‌లో ఎక్కువ సినిమాల్లో నటించింది. ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు కూడా పలు సినిమాలతో సుపరిచితురాలు అయింది. తెలుగులో ఈమె భీమ్లా నాయక్ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి విరూపాక్ష సినిమాతో భారీ విజయం దక్కింది. తెలుగులో వరుసగా సార్, విరూపాక్ష, బింబిసార సినిమాలతో సక్సెస్‌లు దక్కాయి. దాంతో ఈ అమ్మడు ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం తెలుగులో ఈమె మూడు సినిమాల్లో నటిస్తోంది. మూడు సినిమాలు సైతం ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న అఖండ 2 సినిమాలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రాలేదు. నారి నారి నడుమ మురారి సినిమాలోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే. గతంతో పోల్చితే తెలుగులో ఈ సారి మరిన్ని క్రేజీ ప్రాజెక్ట్‌లు చేస్తున్న సంయుక్త మీనన్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంయుక్త మీనన్ తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 3.3 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఈమె మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి చీర కట్టు ఫోటోలతో సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే అందమైన ఎర్ర చీర కట్టు ఫోటోలతో సంయుక్త మీనన్ వైరల్ అవుతోంది. స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించి, రెడ్ చీర కట్టులో అందంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన సంయుక్త మీనన్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 2016లో షైన్ టామ్ చాకో కు జోడీగా పాప్‌కార్న్ సినిమాలో నటించడం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది. తక్కువ సమయంలోనే సంయుక్తకి మలయాళ సినిమా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కింది. ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తూ వచ్చింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఉన్న సంయుక్త మీనన్ కాస్త ఆలస్యంగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకు పోతుంది. అందమైన ఈ మలయాళి ముద్దుగుమ్మ టాలీవుడ్‌లో రాబోయే రెండు మూడు ఏళ్లలో వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేస్తే మరిన్ని సినిమా ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# జిమ్ లో తెలుగమ్మాయి వర్కౌట్స్.. క్యూట్ సెల్ఫీలు చూశారా?



సినీ ఇండస్ట్రీలో ఇప్పుడు అనేక మంది తెలుగమ్మాయిలు తమ టాలెంట్ తో రానిస్తున్నారు. మంచి ఛాన్సులు అందుకుని అదరగొడుతున్నారు. అలాంటి వారిలో శాన్వి మేఘన కూడా ఒకరు. హైదరాబాద్ బ్యూటీ అయిన ఆమె.. తక్కువ సినిమాలతో మంచి ( ే s జ ్ సంపాదించుకుందనే చెప్పాలి. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంది అమ్మడు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే శాన్వీ.. తాజాగా క్యూట్ సెల్ఫీలను పోస్ట్ చేసింది. హైదరాబాద్ లోని ఓ ఫిట్ నెస్ స్టూడియోలో దిగిన పిక్స్ షేర్ చేసిన అమ్మడు.. తన వర్కౌట్స్ రిజల్ట్ ను చూపించేసింది! బ్లాక్ టాప్, కలర్ ఫుల్ షార్ట్ వేసుకున్న బ్యూటీ.. తన కర్లీ హెయిర్ తో బ్యూటిఫుల్ గా ఉందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఇన్స్పిరేషన్ కాదు.. డిసిప్లైన్ గురించి ఆలోచించండంటూ ఇచ్చి క్యాప్షన్ బట్టి ఆమె డెడికేషన్ ఎలా ఉందో క్లియర్ గా చెప్పవచ్చు. మొత్తానికి శాన్వీ పోస్ట్.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కొన్ని నిమిషాల్లో వేలల్లో లైక్స్ అండ్ కామెంట్స్ వచ్చాయి. సో క్యూట్ మేడమ్ అని నెటిజన్లు చెబుతున్నారు. సూపరో సూపర్ అని అంటున్నారు. ఇక ఆమె కెరీర్ విషయానికొస్తే.. హైదరాబాద్ లోనే పుట్టి పెరిగిన శాన్వీ మేఘన.. మెగాస్టార్ చిరంజీవి సైరా నరసింహారెడ్డి మూవీతో తన సినీ జర్నీని స్టార్ట్ చేసింది. 2019లో ఆ సినిమా రిలీజైంది. ఆ తర్వాత నెట్ ఫ్లిక్స్ తెలుగు ఒరిజినల్ పిట్ట కథలు (2021)తో మంచి గుర్తింపు సంపాదించుకుందనే చెప్పాలి. అనంతరం వివిధ ప్రాజెక్టుల్లో ఛాన్సులు వచ్చాయి. బిలాల్ పూర్ పోలీస్ స్టేషన్, పుష్పక విమానం, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వంటి పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది అమ్మడు. కోలీవుడ్ లో కుటుంబస్థాన్ మూవీ చేసి మంచి సక్సెస్ అందుకుంది.

# పూజా హెగ్డే.. క్లాసిక్ లుక్కులో కనువిందు చేసేలా..



సౌత్ నార్త్ అని తేడా లేకుండా ఈమధ్య బాగా బిజీ అవుతున్న నటి పూజా హెగ్డే మళ్లీ తన అందంతో అభిమానులను విశ్వరూపం చూపిస్తోంది. ఇటీవల ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. హల్కా పచ్చ రంగు లెహంగాలో పూజా కనిపించిన ఈ స్టిల్స్ కు లక్షల్లో లైకులు వచ్చాయి. ఫోటోలో ఆమె ఫోజులు, నేచురల్ లైటింగ్ కలిసిపోవడంతో అదిరిపోయే విజువల్స్ వచ్చాయి. ఫోటోలలో పూజా రిట్రో స్టైల్ లోని పల్లెటూరి అమ్మాయిలా కనిపిస్తోంది. చేతికి ఎర్రచూడీలు, మెడలో సంప్రదాయ నగలు, జుట్టును విడదీసి వేసుకోవడం.. ఇవన్నీ చూస్తుంటే ఆమెలోని లుక్స్ ఎప్పటికప్పుడు కొత్తగా హైలెట్ అవుతాయని చెప్పవచ్చు. సింపుల్ గాను, ఎలిగెంట్ గాను ఉండే ఆ లుక్ సోషల్ మీడియాలో మంచి ట్రెండ్ సెట్ చేస్తోంది. పూజా కెరీర్ విషయానికి వస్తే, ఆమె "ఒక లైలా కోసం" సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. తర్వాత దువ్వాడ జగన్నాధం, అరవింద సమేత, అల.. వైకుంఠపురములోరాధే శ్యామ్, మహర్షి, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ వంటి చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. బాలీవుడ్‌లోనూ పూజా "హౌస్‌ఫుల్ 4", "రాధే శ్యామ్", "సర్కస్" వంటి చిత్రాల్లో కనిపించి అక్కడి మార్కెట్లో తనకంటూ ఓ స్థానం ఏర్పరచుకుంది. ఇటీవల ఆమె నటన కంటే ఫ్యాషన్, ఫోటోషూట్లతోనే ఎక్కువగా హైలైట్ అవుతోంది. ఆమె ఫోటోలు ఫ్యాషన్ లవర్స్ కు స్పెషల్ ఇన్‌స్పిరేషన్ లా మారుతున్నాయి. ప్రతి లుక్‌లోనూ కాస్త క్లాసికల్ టచ్ ఉండేలా చూసుకుంటోంది. సాంప్రదాయతను మోడర్న్ స్టైలింగ్‌తో మిక్స్ చేసి చూపించడంలో పూజా కి మంచి నైపుణ్యం ఉంది. ఇక ఈ ఫోటోలలో ఆమె కూర్చున్న తన తీరు చూస్తే, పూజా హెగ్డే నిజంగా ఒక పర్ఫెక్ట్ గ్లామరస్ హీరోయిన్ అని ఫాలోవర్స్ పాజిటివ్ గా స్పందిస్తున్నారు.

# మంచు లక్ష్మి అకౌంట్ హ్యాక్.. ఫ్రెండ్స్ అంతా అలెర్ట్ చేశారుగా!

కొంతకాలంగా సైబర్ మోసాలు ఓ రేంజ్ లో పెరిగిపోతున్నాయన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్ చేసి డబ్బులు అడుగుతున్నారు కేటుగాళ్లు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు ఎవరినీ వదలడం లేదు. దీంతో ఎప్పటికప్పుడు అకౌంట్ హ్యాక్ అయిందని, డబ్బులు పంపొద్దని ఎందరో పెడుతున్న పోస్టులు కనిపిస్తూనే ఉన్నాయి. రీసెంట్ గా నటి మంచు లక్ష్మి ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ కూడా హ్యాక్ అయింది. వెంటనే ఆమె ఇన్ స్టా వాల్ లో ట్రేడింగ్ కు సంబంధించిన పోస్టులు కనిపించాయి. యాప్ లో ఇన్వెస్ట్ చేస్తే ఈజీగా డబ్బులు సంపాదించవచ్చని, తాను కూడా ఇన్వెస్ట్ చేస్తున్నానని ఇన్ స్టా స్టోరీలో హ్యాకర్లు రాసుకొచ్చారు.



Printed, Published and Owned by PENAGONDA SATHISH, Karimnagar (Dist.), Telangana-505001, Editor: PENAGONDA SATHISH. RNI.No. T/TG/2024/0523/7229/1544 Cell: 8333818121, email: akankshanewsdaily@gmail.com